# 7. ద్రవ్యం - బ్యాంకింగ్

* **Full forms** :-

1. Kyc - know your Customer (నో యువర్ కస్టమర్)
2. PAN - Permanent Account Number (పర్మినెంట్ అకౌంట్ నంబర్)
3. PIN - Personal Identification Number (పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబరు)
4. NEFT - National Electronic Fund Transfer (నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్)
5. RTGS - Real Time Gross Settlement (రియర్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్)
6. BSBDA - Basic saving Bank Deposit Account (బేసిక్ సేవింగ్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్)
7. ATM - Automated Teller Machine (ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్)
8. O.D - Over Draft (ఓవర్ డ్రాఫ్ట్)
9. CCTV - Closed Circuit Television (క్లోజ్‌డ్ సర్క్యూట్ టెలివిజన్)
10. SIDBI - Small Industries Dovelopment Bank of India.

* డబ్బు అనేక వస్తువులను సృష్టించగలదు.

* డబ్బు లేకుండా వస్తువులను నేరుగా ఒక దానితో మరొకటి మార్చుకునే పద్ధతినే " వస్తుమార్పిడి పద్ధతి/ బార్టర్ సిస్టమ్" అంటారు.

* కాగితపు డబ్బును రిజర్వ్‌బ్యాంక్ సృష్టిస్తుంది.

* SHG అంటే Self Help Groups (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్) స్వయం సహాయక సంఘాలు.

* వస్తువులను డబ్బులో మార్చుకునే విధానాన్ని "ధరల విధానం / Price System" అంటారు.

* రోమన్ల కాలంలో "బేసెంట్" అనే బంగారు నాణెం ప్రమాణికంగా ఉండేది.

* మౌర్యుల కాలంలో "పాణా" అనే వెండి నాణెం ప్రమాణికంగా ఉండేది.

* భారతదేశంలో తొలి బ్యాంకర్లు అయిన బెంగాల్‌కి చెందిన జగత్‌సేఠ్‌లు, పాట్నాకి చెందిన షా, సూరత్‌కి చెందిన అరుణ్‌జీనాథ్‌జీ, మద్రాసుకి చెందిన చెట్టియార్‌లు.

* 1606లో యూరప్‌లో ఆమస్టర్ డ్యాం పట్టణంలో మొట్టమొదటి సారిగా బ్యాంకును స్థాపించారు.

* బ్యాంకులు ప్రజల దగ్గర నుంచి డబ్బు జమ చేసుకుంటాయి. ఈ డబ్బును బ్యాంకులు ప్రజలకు అప్పులు / రుణాలుగా ఇస్తుంది.

* ప్రస్తుతం డబ్బులు చెల్లించటానికి, తీసుకోవటానికి చెక్కులను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

* ఎవరికైనా డబ్బులు ఇవ్వాలంటే ఆవ్యక్తి పేరుతో చెక్కు ఇస్తారు. బ్యాంకు ద్వారా మరొకరి ఖాతాలోకి డబ్బుని బదిలీ చేయటానికి కూడా చెక్కును ఉపయోగించవచ్చు.

* ప్రస్తుతం బ్యాంకింగ్ కార్యకలాపాలను ఇంటర్నెట్ ఉన్న కంప్యూటర్లతోను, ప్రసార మాధ్యమాలతోనూ నిర్వహిస్తున్నారు. దీనినే " ఎలక్ట్రానిక్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్" అంటారు.
* అనేక బ్యాంకులు డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, ఫోన్ బ్యాంకింగ్ వంటి వాటి ద్వారా తమ ఖాతదారులకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నాయి.

  ఉదా :- భీమ్ పే, ఫోన్ పే, SBI భీమ్, రూపే ......
* తొలి బ్యాంకర్లు "కాగితపు డబ్బు" ని "హుండీలు" అంటారు.
* 1606లో యూరపులో ఆమ్‌స్టర్ డాం ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉండేది.
* ATM అంటే "ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్లు" అంటారు.
* బ్యాంకులు వివిధ అవసరాలకోసం ప్రజలకు రుణాలు ఇస్తాయి.

  ఉదా :- విద్యా రుణం, వ్యక్తిగత రుణాలు, పంట రుణాలు / Crop loans, గృహరుణం ...etc
* RBI - Reserve Bank of India (రిజర్వ్ బ్యాంక్)
* RBI ప్రధాన కార్యాలయం "ముంబాయిలో" ఉంది.
* ప్రస్తుత RBI గవర్నర్. Mr. ఉర్జిత్ పటేల్ గారు.
* RBI లో 4గురు డిప్యూటీ గవర్నర్లు కలరు. వారు

  1. BP కాన్‌గ్రో, 2) NS విశ్వనాథన్ 3) విఠల్ ఆచార్య 4) మహేష్‌కుమార్ జైన్
* 1రూ నాణేన్ని, నోటుని ఆర్థికశాఖా విడుదల చేస్తుంది. దానిపై సంతకం కూడా కేంద్ర ఆర్థికశాఖ మంత్రిదే ఉంటుంది.
* RBI ను 1935 ఏప్రిల్ 1వ, కలకత్తాలో స్థాపించారు.
* వ్యవసాయ, పరిశ్రమల అభివృద్ధికి NABARD నిధులు ఇస్తుంది.
* బ్యాంకు ఖాతాలు రెండు రకాలు 1. పొదుపు ఖాతా 2. కరెంట్ ఖాతా
* పొదుపు ఖాతాలో డబ్బును దాచుకోవచ్చు. బ్యాంకు దానికి వడ్డీ కూడా ఇస్తుంది. ఆ డబ్బును మనం అడినప్పుడు చెల్లిస్తానన్న హామీ బ్యాంకు ఇస్తుంది.
* కరెంటు ఖాతాని చాలా మంది వ్యాపారవేత్తలు, దుకాణదారులు, కంపెనీలకు రోజువారీ ఆదాయం, ఖర్చులకోసం వాడుకుంటారు.

<u>ప్రాక్టీస్ బిట్స్</u>

1. డబ్బు లేకుండా వస్తువులను మార్చుకునే విధానాన్ని .............. అంటారు.

   1) వస్తు మార్పిడి విధానం 2) ధరల విధానం

   3) వస్తువుల విధానం 4) పైవేవీకాదు
2. ధరల విధానంలో ఏ వస్తువు మరియు సేవనైనా .......... ద్వారా పొందవచ్చు.

   1) సేవ 2) బియ్యం 3) మేక 4) డబ్బు
3. "బీసెంట్" ............... కాలం వారిది.

   1) మౌర్యుల కాలం 2) ఆర్యుల కాలం 3) రోమన్ కాలం 4) ద్రావిడుల కాలం

4. బీసెంట్ ............... నాణెం.

1) వెండి 2) కాపర్/ఇత్తడి 3) బంగారం 4) రాగి

5. "పణ" అనే వెండి నాణెం .............. ల కాలంలోనిది.

1) మౌర్యులు 2) ఆర్యన్ 3) రోమన్ 4) ద్రావిడులు

6. 1606లో యూరపులో ................ ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉండేది.

1) లండన్ 2) ఆమస్టర్‌డాం 3) పారిస్ 4) రోమ్

7. క్రింది వాటిలో ఏది డిపాజిట్ కాదు.

1) పొదుపు 2) క్రెడిట్‌కార్డు 3) ఫిక్స్‌డ్ 4) కరెంటు

8. ATM

1) Automatic Teller Machine / ఆటోమాటిక్ టెల్లర్ మిషన్

2) Automated Teller Machine / ఆటోమోటెడ్ టెల్లర్ మిషన్

3) Any time Money / ఎనీ టైమ్ మనీ

4) All time Money / ఆల్ టైమ్ మనీ

9. సరియైన జతను గుర్తించండి.

1. జగత్ సేఠ్‌లు ----- బెంగాల్

2. షా ----- సూరత్

3. చెట్టియార్ ----- పాట్నా

4. అరుణ్‌జీనాథ్ జీ ----- మద్రాస్

10. ............ సౌకర్యం ద్వారా రకరకాల చెల్లింపులు చేయవచ్చు.

1) డెబిట్ కార్డు 2) క్రెడిట్ కార్డు 3) ATM / ఎటియమ్ కార్డ్ 4) ఏదీకాదు

11. GST అనగా

1. Gross Sales Tax / గ్రాస్ సేల్స్ ట్యాక్స్

2. Goods sales Tax / గూడ్స్ సేల్స్ టాక్స్

3. Goods and Services Tax / గూడ్స్ అండ్ సర్వేసెస్ టాక్స్

4. Gross and Services Tax / గ్రాస్ అండ్ సర్వేసెస్ టాక్స్

12. అన్నింటికన్నా సురక్షితమైన చెక్కు ఏది?

1) క్రాస్ చెక్కు 2) ఓపెన్ చెక్కు 3) 1 మరియు 2 4) ఏదీకాదు

13. RBI ను / రిజర్వ్‌బ్యాంకును ............ సం॥లో స్థాపించారు. (4)

1) 1930 2) 1932 3) 1934 4) 1935

14. తొలి బ్యాంకర్లు కాగితపు డబ్బును ............. అనేవారు.

1) కాగితం 2) నాణేలు 3) చెక్కులు 4) హుండీలు

15. క్రింది వాటిలో ఏ 'యాప్' డబ్బును ఒకరి దగ్గర నుండి ఇంకొకరికి బదిలీ చేయటానికి కుదరదు.

1) ఫోన్ పె 2) SBI భీమ్ 3) టెజ్‌యాప్ 4) హాట్‌స్టార్

16. COD అనగా

1. Credit on Delivery / క్రెడెట్ ఆన్ డెలివరీ 2. Cash on Delivery / క్యాష్ ఆన్ డెలివరి

3. Credit on Demand / క్రెడిట్ ఆన్ డిమాండ్ 4. Cash on Demand / క్యాష్ ఆన్ డిమాండ్

17. ............ ద్వారా ఇప్పుడు వస్తువులను మార్చుకుంటున్నారు.

1) వస్తువులు 2) డబ్బు 3) సేవ 4) పైవన్నీ

18. భారతదేశంలో కెల్లా ............. అతిపెద్ద వాణిజ్య బ్యాంకు

1) RBI 2) HDFC 3) పంజాబ్ నేషనల్ బ్యాంక్ 4) SBI

19. RBI / రిజర్వ్ బ్యాంకు గురించి సత్యము కాని దానిని గుర్తించండి.

1. RBI ను 1935లో స్థాపించారు.

2. దీని ప్రధాన కార్యాలయం ముంబాయిలో కలదు.

3. ఇది బ్యాంకులకే బ్యాంకు

4. దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలో కలదు

20. 1రూ నోటుని, నాణేన్ని విడుదల చేసేది.

1) RBI 2) SBI 3) ఆర్థిక శాఖ మంత్రి 4) ఏదీకాదు

21. ............ బ్యాంకు వ్యవసాయ అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి, పరిశ్రమ అభివృద్ధికి డబ్బుని ఇస్తుంది.

1) RBI 2) పంజాబ్ నేషనల్ బ్యాంకు

3) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 4) నాబార్డ్

22. SIDBI అనగా

1. Small Industries Development Bank of India
(స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)

2. Small Indian Development Bank for Industies.
(స్మాల్ ఇండియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఫర్ ఇండస్ట్రీస్)

3. Savings Bank for Industrial Development Bank
(సేవింగ్స్ బ్యాంక్ ఫర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్)

4. ఏదీకాదు

23. సరుకుల మీద వేసే పన్ను / సుంకంను .......... అంటారు.

1) ఎక్సైజ్ సుంకం 2) విద్యుత్ 3) ఆక్ట్రాయ్ 4) గూడ్స్ టాక్స్

24. సరియైన వాక్యాన్ని గుర్తించండి.

1. TDS – టాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్ 2. వస్తువుల మార్పిడికి డబ్బు మాధ్యమంగా పనిచేస్తుంది.

3. మౌర్యుల కాలంలో "బీసెంట్" అనేది బంగారు నాణెం 4. 'పాణా' అంటే వజ్రపు నాణెం

1) 1 మరియు 2 సరియైన వాక్యాలు

2) 3 మరియు 4 రెండూ సరియైన వాక్యాలు

3) 1 మరియు 3 వాక్యాలు సరియైనవి.

4) 2 మరియు 3 వాక్యాలు సరియైనవి.

25. సరికాని దానిని గుర్తించండి.

1) చెక్కు  2) డిమాండ్ డ్రాఫ్ట్  3) హుండీలు  4) 108 సేవలు

26. ప్రస్తుత రిజర్వ్ బ్యాంకు గవర్నర్

1) మిస్టర్ భన్వర్‌లాల్  2) మిస్టర్ ఉర్జిత్ సింగ్ పటేల్

3) మిస్టర్ రమేష్ కుమార్  4) పైవేవీకావు

27. సరికాని దానిని గుర్తించండి.

ఎ) రోమన్లకాలంలో 'బీసెంట్' అనే బంగారు నాణె, ప్రామాణికంగా ఉండేది.

బి) కాగితపు డబ్బుకి మరోపేరు 'హుండీలు'

సి) భారతదేశంలో ద్రవ్యము యొక్క ముద్రణ చెలామణికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బాధ్యత వహిస్తుంది.

డి) మౌర్యుల కాలంలో 'పాణా' అనే వెండినాణెం ప్రామాణికంగా ఉండేది.

1) ఎ  2) బి  3) ఎ  4) సి

28. జతపరచండి :-

| <u>ఎ</u> | <u>బి</u> |
|---|---|
| ఎ) మనం నగదు తీసుకువెళ్ళాల్సిన అవసరం లేకుండా మన ఖాతాలోంచి చెల్లింపులు చేయటానికి వీలు కల్పించే బ్యాంకింగ్ సౌకర్యం. | 1) నెట్ బ్యాంకింగ్ |
| బి) రోజులో 24 గంటలలో ఎప్పుడైనా డబ్బు జమ చేయటానికి తీసుకోవటానికి వీలు కల్పించే బ్యాంకింగ్ సౌకర్యం. | 2) క్రెడిట్ కార్డు |
| సి) ఇంటర్నెట్ ద్వారా బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించుటకు సహాయం చేసే సౌకర్యం. | 3) డెబిట్ కార్డు |
| డి) ఈ సౌకర్యం ఉపయోగించి రకరకాల చెల్లింపులు చేయవచ్చు. | 4) ఎ.టి.యమ్ |

1) ఎ-4, బి-3, సి-2, డి-1  2) ఎ-2, బి-4, సి-1, డి-3

3) ఎ-3, బి-2, సి-1, డి-4  4) ఎ-1, బి-4, సి-3, డి-2

29. ప్రాథమిక  పొదుపు ఖాతా (BSBDA) కి సంబంధించి సరికానిదేదో గుర్తించండి.

ఎ) కనీస నిల్వ అసలు లేకుండా ఉండుట

బి) ఎలక్ట్రానిక్ చెల్లింపు సేవలు పొందలేక పోవుట.

సి) వ్యక్తులకు ఖాతా తెరుచుటకు వయసు, ఆదాయం, జమ  చేయవలసిన కనీస మొత్తం వంటివి లేవు.

డి) నెలకు 4 సార్లు నగదు తీసుకోవడం అనుమతించబడుట

1) ఎ    2) బి    3) డి    4) సి మరియు డి

30. ఈ క్రింది వానిలో చిన్న ఖాతాలకు సంబంధం లేనిది ఏదో గుర్తించండి.

ఎ) ఈ ఖాతాలో ద్రవ్యం 1 లక్ష రూపాయలకు మించరాదు.

బి) ఏ సమయంలో కూడా, కనీస నిల్వ 50,000 కి మించరాదు.

సి) తీసుకున్న నగదు ఒక నెలలో 10,000 మించ ఉండరాదు.

డి) చిన్న ఖాతాలు 13 నెలల వరకు అమలులో ఉంటాయి.

1) ఎ, బి, సి    2) డి    3) సి    4) బి, సి, డి

31. కరెంట్ ఖాతాకి సంబంధించి సరైనదేదో గుర్తించండి.

ఎ) చాలామంది వ్యాపారవేత్తలకు కరెంట్ ఖాతాలు ఉంటాయి.

బి) కరెంట్ ఖాతాలు నగదు తీసుకొనుట, జమచేయుటపై పరిమితి లేదు.

సి) కరెంట్ ఖాతాలో ఉన్న మొత్తముపై బ్యాంక్ వడ్డీ చెల్లించదు.

డి) బ్యాంక్ సేవా రుసుము వసూలు చేస్తుంది.

1) ఎ, డి, సి    2) బి, సి, డి    3) ఎ, బి, సి, డి    4) డి

32. సరికానిదేదో గుర్తించండి :-

| | | |
|---|---|---|
| A) B.S.B.D.A | : | Basic saving Bank Deposit Account |
| B) N.E.F.T | : | National Electronic Fund Transfer |
| C) S.H.G | : | Self Help Group |
| D) A.T.M | : | Any Time Money |

1) B and C    2) A and B    3) D    4) A

33. సరికానిదేదో గుర్తించండి :-

1) ఫిక్స్‌డ్ లేదా టర్మ్ డిపాజిట్ లో అది వేసిన కాలంలోపు డబ్బు తీసుకోవడానికి వీలు లేదు.

2) ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వడ్డీ శాతం ఎక్కువ.

3) ఒక రూపాయి నోటును జారీ చేసే అధికారం R.B.I కి కలదు.

4) నాణేలను జారీచేసే అధికారం ఆర్ధికశాఖకి కలదు.

1) డి    2) సి    3) బి మరియు సి    4) ఎ మరియు డి

# 8. జీవనోపాధులు - సాంకేతిక విజ్ఞాన ప్రభావం

* <u>చేనేత కార్మికుల సమస్యలు :-</u>

1. తక్కువ వేతనం
2. ఉత్పత్తి చేసిన బట్టను బట్టి కూలీ చెల్లిస్తారు.
3. సామాజిక భద్రత లేదు.
4. గృహవసతి లేకపోవటం
5. ఆహార అభద్రత
6. ఆరోగ్య సమస్యలు

* పారిశ్రామిక విప్లవంలో కొత్త యంత్రాలు కనుగొనటం :

| వ.సం. | కనుగొన్న వస్తువు | | శాస్త్రవేత్త |
|---|---|---|---|
| 1. | స్టీమ్ ఇంజను / ఆవిరియంత్రము | - | జేమ్స్‌వాట్ |
| 2. | కాటన్ జిన్ | - | జేమ్స్ హరిగ్రీవ్స్ |
| 3. | టెలిగ్రాఫ్ | - | సామ్యూల్ ఎఫ్.బి. మోర్స్ |
| 4. | టెలిఫోన్ | - | అలెగ్జాండర్ గ్రహంబెల్ |
| 5. | కుట్టు మిషన్ | - | ఐసాక్ సింగర్ |

* సాంకేతిక విజ్ఞానం వలన అన్ని రంగాలు అభివృద్ధి చెందాయి.

* సాంకేతిక విజ్ఞానాన్ని మనం రోజూ చూస్తూన్నాం. వినియోగించుకుంటున్నాము.

* కొత్త యంత్రాన్ని లేదా ఉత్పత్తి విధానాన్ని తొలిసారిగా కనుక్కోన్నప్పుడు దానిని " ఆవిష్కరణ" అంటారు.

* అమెరికాలో కార్ల ఉత్పత్తిని వేగవంతం చేయటానికి హెన్రీఫోర్డు "అసెంబ్లీలైన్" విధానాన్ని ప్రవేశపెట్టాడు.

* కొత్త యంత్రాల వినియోగం కూడా కొత్త ఉద్యోగాలకు దారితీసింది.

* సి. హెచ్. కంబైన్డ్ హర్వెస్టర్.

* వరికోత యంత్రాన్ని వినియోగించటం వల్ల సకాలంలో, తక్కువ సమయంలో పంట నష్టం కాకుండా వరిని కోస్తుంది.

* భారతదేశంలో వ్యవసాయం తర్వాత వస్త్ర పరిశ్రమ ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తుంది.

* మెల్లలు నాణ్యమైన బట్టను ఉత్పత్తి చేస్తాయి. మరమగ్గాలు మీద నేసే బట్ట నాణ్యత ఓమాదిరిగా ఉంటుంది.

* భారతదేశంలో గత అయిదు దశాబ్దాల కాలంలో మరమగ్గాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి.

* వ్యవసాయం, పరిశ్రమలకు మద్దతు ఇచ్చేవి సేవారంగంలోకి వస్తాయి.

* సమాచార రంగంలో సాంకేతిక విజ్ఞానాన్ని రావడం వల్ల సమాచారం వేగంగా, అందరికీ తేలికగా అందుబాటులోకి వస్తుంది.

* భారతదేశంలో టెలీకమ్యూనికేషన్ నెట్‌వర్క్ ప్రపంచంలో మూడవ అతిపెద్దది.

* MNC :- Multi National Companies (బహుళజాతి కంపెనీలు)
* టీచింగ్, బ్యాంకింగ్, ట్రాన్స్‌పోర్ట్/ రవాణా ఇవన్నీ సేవారంగంలోకి వస్తాయి.
* భారత ఆర్థిక వ్యవస్థలో 3 రంగాలు కలవు. అవి

  1) ప్రాథమిక రంగం, 2) ద్వితీయ రంగం, 3) తృతీయ రంగం.
* వ్యవసాయం, గనులు, తోటలు ప్రాథమిక రంగంలోకి వస్తాయి.
* పరిశ్రమలు, యంత్రాలు మొ॥వి ద్వితీయ రంగంలోకి వస్తాయి.
* బ్యాంకింగ్, డాక్టర్లు, లాయర్లు, రవాణా మొ॥వి తృతీయ/ సేవా రంగంలోకి వస్తాయి.
* MNREGA - Mahatma Gandhi National Rural Employment Guarantee Act. (మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం)
* భారతదేశంలో మిల్లుల ద్వారా ఉత్పత్తిని బ్రిటీష్‌వాళ్ళు ప్రవేశపెట్టారు.
* వస్త్రాలను అవి తయారుచేసే దారాల ఆధారంగా వర్గీకరించారు. అవి

  1) నూలు 2) సింథటిక్ 3) బ్లెండెడ్ 4) ఉన్ని5) పట్టు
* 1980 సం॥ నుండి భారతదేశంలఓ వస్త్రాల ఉత్పత్తిలో మర మగ్గాల వాటా ఎక్కువగా ఉంది.
* 1988 & 2009 లెక్కల ప్రకారం తమిళనాడు రాష్ట్రంలో ఎక్కువ చేనేత మగ్గాలు కలవు.
* భారతదేశంలో 1995 నుండి మొబైల్ ఫోనులు అందుబాటులోకి వచ్చాయి.
* 1995-2002 వరకు ఫోన్ చేసిన వారు ఫోను అందుకున్నవారు ఇద్దరు డబ్బులు చెల్లించాలి.
* 1940లో భారతదేశంలో 40,000 మరమగ్గాలు మాత్రమే ఉన్నాయి.
* ప్రస్తుతం మనదేశంలో 5 లక్షల మరమగ్గాలు కేంద్రాలలో 23 లక్షల మరమగ్గాలు పనిచేస్తున్నాయి.
* తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్‌లలో మరమగ్గం కేంద్రాలు ఎక్కువగా ఉన్నాయి.
* మరమగ్గాలలో 60 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది.
* ఆంధ్రప్రదేశ్‌లో 50,000 మరమగ్గాలు ఉన్నాయి.
* 2009 లెక్కల ప్రకారం అతి తక్కువ చేనేత మరమగ్గాలు కలిగిన రాష్ట్రం పంజాబ్
* భారతదేశంలో మొబైల్ ఫోనుల సంఖ్య 2001లో 50 లక్షల నుండి 2012 మే నాటికి 92.9 కోట్లకు చేరింది.
* 2003 నుండి మాత్రమే ఫోను చేసినవారికి మాత్రమే ఖర్చు అవుతుంది.
* ల్యాండ్‌లైను ఫోనుల కంటే మొబైల్ ఫోనులు 20 రెట్లు ఎక్కువ.
* భారతదేశం టెలికమ్యూనికేషన్‌లో ప్రపంచంలో 3 స్థానంలో ఉంది.
* జియో, ఎయిర్‌టెల్, వోడా ఫోన్ ఇది మొబైల్ నెట్ వర్క్స్.
* ప్రస్తుత రోజులలో మనం వివిధ యాప్స్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నాము.
* సాంకేతిక విజ్ఞానాన్ని వివిధ రంగాలలోకి అందుబాటులోకి వచ్చింది. అంతరిక్ష రంగంలో కూడా బాగా ఉపయోగిస్తున్నారు.

## ప్రాక్టీస్ బిట్స్ :

1. సాంకేతిక విజ్ఞానాన్ని మనం రోజూ చూస్తున్నాం. వినియోగించుకుంటున్నాం ఉదా :-

   1) టి.వి 2) కంప్యూటర్ 3) మొబైల్ ఫోన్ 4) పైవన్నీ

2. "కంబైన్డ్ హార్వెస్టర్" ఏఏ పనులను చేస్తుంది.

   1) వరిని కోయటం 2) నూర్పిడి 3) పోతపోసి గింజ -పొల్లును 4) పైవన్నీ

3. భారతదేశంలో మిల్లులు ద్వారా ఉత్పత్తిని ............. ప్రవేశపెట్టారు.

   1) పోర్చుగీస్ 2) ఫ్రెంచి 3) బ్రిటీష్ 4) భారతీయులు

4. అమెరికాలో కార్ల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి ............ 'అసెంబ్లీ లైన్' విధానాన్ని ప్రవేశపెట్టారు.

   1) హెన్రీఫోర్ట్ 2) సుజుకి 3) హిందుస్థాన్ మోటర్ 4) రోల్స్ రాక్

5. .......... యంత్రం వల్ల కార్మాగారంతో పనివిధానం పూర్తిగా మారిపోయింది.

   1) ఎక్స్‌రే 2) రేడియో 3) టివి 4) స్టీమ్ ఇంజను / ఆవిరి యంత్రం

6. కమ్యూనికేషన్ టెక్నాలజీకి ఉదాహరణలు

   1) రేడియో 2) టివి 3) కంప్యూటర్ 4) పైవన్నీ

7. భారతదేశంలో పురాతన వ్యవసాయ విధానంలో ......... పరికరాలను ఉపయోగిస్తారు

   1) చెక్క నాగలి 2) చేతిపార 3) కొడవలి 4) పైవన్నీ

8. జతపరచండి :

| | | | |
|---|---|---|---|
| 1. | టెక్నాలజీ | ( ) | ఎ) మొదటిసారి పెట్టుబడి పెట్టడం |
| 2. | పెట్టుబడి | ( ) | బి) కార్లు |
| 3. | హెన్రీఫోర్ట్ | ( ) | సి) రోజు వారీ జీవితంలో వాడుకునేది |

   1) సి, ఎ, బి 2) బి, ఎ, సి 3) సి, బి, ఎ 4) బి, సి, ఎ

9. పారిశ్రామిక విప్లవం ఏ దేశంలో మొదలయ్యింది.

   1) జపాన్ 2) ఆస్ట్రేలియా 3) ఇంగ్లాండ్ 4) అమెరికా

10. భారతదేశంలో టెలీ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ప్రపంచంలో ........ స్థానంలో ఉంది

    1) మొదటి 2) రెండవ 3) మూడవ 4) నాలుగవ

11. ఆధునిక విజ్ఞానం మరియు కొత్త నైపుణ్యాలు ........... ను సృష్టించాయి.

    1) తక్కువ అభివృద్ధి 2) నిరుద్యోగిత 3) కొత్త ఉద్యోగాలు 4) ఏవీకావు

12. భారతదేశంలో హరిత విప్లవాన్ని ........... ప్రారంభించారు.

    1) సుందర్‌లాల్ బహుగుణ 2) యమ్.యస్.స్వామినాథన్
    3) నార్మగ్ బోర్లాగ్ 4) పైవారు ఎవరూ కాదు

13. చిప్కో ఉద్యమ పితామహుడు

    1) సుందర్‌లాల్ బహుగుణ 2) మహాత్మగాంధీ
    3) స్వామినాథన్ 4) బోర్లాగ్

14. మనదేశంలో 1940లో ............... మరమగ్గాలు ఉండేవి.

1) 40,000　　2) 50,000　　3) 30,000　　4) 20,000

15. క్రింది వాటిలో సరియైనది కానిది ఏది?

1) సిహెచ్. అంటే కంబైన్డ్ హార్వెస్టర్

2) సిహెచ్ అనగా ఒక ముఖ్యమైన యంత్రము. దీనిని వరికోత యంత్రం వారు ఉపయోగిస్తారు.

3) ఇది పంటను నాశనం చేస్తుంది.

4) ఇది గింజల పొట్లు, పొల్లును వేరుచేస్తుంది.

16. తప్పుగా జతపరచిన దానిని గుర్తించండి.

1) జేమ్స్ వాట్ – టెలిగ్రాఫ్

2) జె.యల్. బియర్డ్ – పత్తి మిల్లు

3) మార్కోని – రేడియో

4) థామస్ ఆల్వా ఎడిసన్ – విద్యుత్ బల్బు

1) 1 మాత్రమే　　2) 1 మరియు 2　　3) 3 మరియు 4　　4) 2 మాత్రమే

17. క్రింది వాక్యాలలో సరియైన దానిని గుర్తించండి.

1) పారిశ్రామిక విప్లవం మొదటిగా చైనాలో ప్రారంభమైంది.

2) బ్యాంకులు సేవారంగంలోకి వస్తాయి.

3) వ్యవసాయం ద్వితీయరంగం క్రిందకి వస్తుంది.

4) విద్యాబోధన / టీచర్లు ప్రాథమిక రంగంలోకి వస్తారు.

18. MNREGA ను విస్తరించుము.

1. (మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం)

2. (మహాత్మ గాంధీ నేషనల్ రియల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ యాక్ట్)

3. (మహాత్మగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ జెనరేషన్ యాక్ట్)

4. ఏదీకాదు.

19. క్రింది వానిలో సత్యమును కనుగొనుము.

ఎ) 1980 నుంచి భారతదేశంలో వస్త్ర ఉత్పత్తిలో మరమగ్గాలవాటా ఎక్కువగా వుంది.

బి) మరమగ్గాలలో 60 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది.

సి) 1988 మరియు 2009 సంవత్సరాలలో అత్యధిక మర మగ్గాలు కలిగిన రాష్ట్రం– తమిళనాడు.

1) 2009 సం॥ అతి తక్కువ చేనేత మరమగ్గాలు కలిగిన రాష్ట్రం – పంజాబ్

1) ఎ మరియు డి　2) బి మరియు సి　　3) ఎ,బి,సి,డి　　4) ఎ,సి,డి

20. క్రింది వానిలో సరికానిది గుర్తించుము.

ఎ)1995-2002 వరకు ఫోన్ చేసిన వారు ఫోను అందుకున్న వారు ఇద్దరు డబ్బులు చెల్లించాలి.

బి)2003 నుండి మాత్రమే ఫోను చేసిన వారికి మాత్రమే ఖర్చు అవుతుంది.

సి)భారతదేశం టెలికమ్యూనికేషన్స్‌లో ప్రపంచములో 2వ స్థానంలో వున్నది.

డి)టెలికమ్యూనికేషన్ సేవలలో ప్రవేయిట్ కంపెనీల వాటా పెరుగుతుంది.

1) బి సరికానిది 2) డి సరికానిది 3) ఎ సరికానిది 4) సి సరికానిది

## 9. ప్రజారోగ్యం - ప్రభుత్వం

* స్వచ్ఛమైన నీరు, సరియైన పరిశుభ్రత, కనీస ఆహార, విద్య, ఆరోగ్య సౌకర్యాలు అందరికీ అవసరం.
* ఆరోగ్య. కేంద్రాలు, ఆసుపత్రులతో కూడిన ప్రజా ఆరోగ్య సేవలను ప్రభుత్వం నిర్వహిస్తుంది.
* ఔషధాలు తయారు చేయడంలో ప్రపంచంలో భారతదేశం నాల్గవ పెద్ద దేశం.
* ఔషధాలు ఎగుమతులలో కూడా భారతదేశం ముందుంది.
* ప్రతి సంవత్సరము సుమారు 15000 మంది వైద్యులు అర్హత పొందుతున్నారు.
* ప్రతిగ్రామంలో ఒక ఆశ (ASHA) కార్యకర్త, అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు.
* మనదేశంలో ప్రవేటు రంగంలో అనేక రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి.
* ASHA - Accredated Social Health Activist
* MPHA - Multi Purpose Health Assistant (మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్)
* PHC- Primary Health Centre (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)
* ప్రతి 5000 మందికి ఒక ఆరోగ్య ఉపకేంద్ర అందుబాటులో ఉంటుంది. ( గ్రామస్థాయిలో)
* PHC / ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మండల స్థాయిలో ఉంటాయి.
* PHC కింద 30,000 జనాభా (5 ఉపకేంద్ర ప్రాంతాలు) ఉంటుంది.
* (4 లేదా 5 పి.హెచ్.సిలకు కలిపి ఒక ప్రజా ఆరోగ్య కేంద్రం ఉంటుంది)
* ప్రజా ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి కలదు.
* డివిజన్ స్థాయిలో 100 పడకలతో ప్రాంతీయ ఆసుపత్రి ఉంటుంది.
* జిల్లా స్థాయిలో జిల్లా ఆసుపత్రి ఉంటుంది.
* ప్రపంచంలో కెల్లా భారతదేశంలోనే అధికంగా వైద్య కళాశాలలున్నాయి.
* భారతదేశంలో 1950లో 2717 ఆసుపత్రులు ఉండేవి.
* 1991 నాటికి 11,174 ఆసుపత్రులుగా పెరిగాయి.
* 2000 సంవత్సరం నాటికి వాటి సంఖ్య 18,218కి పెరిగింది.
* RMP - Registered Medical Practitioners (గ్రామీణ ప్రాంతాలలో నమోదు చేసుకున్న వైద్య సేవకులు)
* తెల్లకార్డు ఉన్న కుటుంబాలకు ఆరోగ్య భీమా పథకంగా "ఆరోగ్యశ్రీ" ని మొదలుపెట్టారు.
* ప్రస్తుతం '108', '104' ప్రజాసేవలో బాగా పనిచేస్తున్నాయి.
* 104- వాహనంలో ఆరోగ్య సిబ్బంది మందులలో సహా ప్రతి గ్రామానికి నెలనెలా వెళ్ళి ఆరోగ్య. పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేస్తున్నారు.
* 108 - అత్యవసర సమయాల్లో ఫోన్ చేయగానే చేరుకొని ప్రథమ చికిత్స అందించడమేకాక బాధిత /

రోగులను తదుపరి వైద్య సేవల నిమిత్తం దగ్గరలోని ఆసుప్రతికి చేరుస్తుంది.

* W.H.O - world Health Organisation (ప్రపంచ ఆరోగ్య సంస్థ)
* ఆంధ్రప్రదేశ్‌లో 5 సంవత్సరాల లోపు పిల్లల్లో వయస్సుకు తగ్గ బరువులేని వాళ్ళు 33% ఉన్నారు.
* ఎ.పిలో 31% మహిళలు, 25% పురుషులు పోషకాహారలోపానికి గురవుతున్నారు.
* BMI - Body Mass Index (శరీర పదార్థ సూచిక)
* రక్షిత మంచినీరు త్రాగక చాలామంది చనిపోతున్నారు.
* కేర్, అపోలో మొ॥వి ప్రవేటు ఆసుపత్రులు.
* గాంధీ ఆస్పిటల్, నిమ్స్, ఎన్.ఆర్.ఐ ఆసుపత్రులు ప్రభుత్వ ఆసుపత్రులు.

<u>ప్రాక్టీస్ బిట్స్</u>

1. PHC అనగా

   1) ఫిజికల్లీ హాండికాప్డ్ / Physically Handicapped

   2) ప్రైమరీ హెల్త్ సెంటర్ / Primary Health Centre

   3) పోలియో హెల్త్ సెంటర్ / Polio Health Centre

   4) ప్రైమరీ హెల్త్ కౌన్సిల్ / Primary Health Council

2. ఔషధాలు తయారు చేయడంలో ప్రపంచంలో భారతదేశం ............ స్థానంలో ఉంది.

   1) మొదటి 2) రెండవ 3) మూడవ 4) నాలుగవ

3. .......... ఆరోగ్య సేవలు ప్రభుత్వానికి చెందినవి కావు. ప్రభుత్వ నియంత్రణలో ఉండు

   1) ప్రవేటు 2) ప్రభుత్వ 3) జాయింట్ 4) మాస్

4. గ్రామ స్థాయిలో ఒక ............ కార్యకర్త, ప్రజలకు వైద్య సదుపాయాలు అందటంలో సహాయం చేస్తాడు.

   1) 'ఆశ' కార్యకర్త 2) అక్ష కార్యకర్త 3) ఆపిఫా కార్యకర్త 4) ఏదీ కాదు

5. స్థానికంగా మందులను ఎక్కడ నుంచి తెచ్చుకుంటారు.

   1) ఆయుష్ 2) ఆశ 3) అంగన్‌వాడీ 4) ఏదీకాదు

6. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య పథకం.

   1) ఆరోగ్యశ్రీ 2) జీవనజ్యోతి 3) యల్.ఐ.సి 4) పైవన్నీ

7. .......... ఆర్టికల్ భారత రాజ్యాంగంలో "జీవించే హక్కు" గురుంచి తెలుపుతుంది.

   1) Art 24 2) Art 17 3) Art 21 4) Art 15

8. ప్రతి సంవత్సరం .......... మంది డాక్టర్లు అర్హత పొందుతున్నారు.

   1) 10,000 2) 12,000 3) 14,000 4) 15,000

9. ............ వాహన సేవలు అత్యవసర సమయాల్లో ఫోన్ చేయగానే చేరుకొని ప్రథమ చికిత్స అందిస్తాయి.

1) 104 2) 108 3) 308 4) 304

10. ప్రజా ఆరోగ్య కేంద్రంలో ................ పడకలు ఉంటాయి.

1) 30 2) 40 3) 50 4) 100

11. WHO ............. స్థాయిలో ఉంటుంది.

1) జాతీయ 2) స్థానిక 3) అంతర్జాతీయ 4) రాష్ట్ర

12. విటమిన్ – ఎ ఇంజక్షను పిల్లలకు ................ నివారణ కోసం ఇస్తారు.

1) పోలియో 2) డిపిటి 3) అంధత్వం 4) పైవన్నీ

13. DPT వాక్సిన్ ని మన శరీరంలో ............ భాగంలో వేస్తారు.

1) కుడిచెయ్యి 2) ఎడమచెయ్యి 3) పిరుదులు /తొడమీద 4) నోటిలో

14. HIV

1. Human Immuno dificiency virus (హ్యూమన్ ఇమ్యూన్ డెఫిషియన్స్ వైరస్)

2. Human Immuno Virus (హ్యూమన్ ఇమ్యూనో వైరస్)

3. Health Immuno deficiency Virus (హెల్త్ ఇమ్యూనో డెఫిషియనే వైరస్)

4. Health Immuno Virus (హెల్త్ ఇమ్యూనో వైరస్)

15. 'ఆయూష్' అనేది ............ శాఖ క్రిందకు వస్తుంది.

1) వ్యవసాయం 2) విద్య 3) HRD 4) ఆరోగ్య

16. B.M.I

1. Body Measured Indicator (బాడీ మెజర్డ్ ఇండికేటర్)

2. Base Mass Index (బేస్ మాస్ ఇండిక్స్)

3. Body Mass Index (బాడీ మాస్ ఇండిక్స్)

4. ఏదీకాదు

17. ............. మండల స్థాయిలో పనిచేస్తాయి.

1) PHC 2) ఏరియా హాస్పిటల్ 3) కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 4) పైవన్నీ

18. ప్రభుత్వ ఆసుపత్రుల ముఖ్య ఉద్దేశం

1) ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించటం

2) రోగాలను రాకుండా చేయటం

3) ప్రజల సంక్షేమం మరియు పరిశుభ్రత కోసం

4) పైవన్నీ

19. 1991లో ................. ఆసుపత్రులు కలవు.

1) 10,174 2) 11,174 3) 19,174 4) 11,274

20. మలేరియా జ్వరాలు రావడానికి .............. ప్రధాన కారణం.

1) ఈగలు 2) ఎలుకలు 3) దోమలు 4) పైవన్నీ

21. ఏ కారణం వల్ల గ్రామ స్థాయిలో వైద్యులు పనిచేయరు.

1) సేవాతత్వం లేకపోవటం 2) ఉద్యోగంలో అసంతృప్తి

3) పట్టణంలో కన్నా సంపాదన తక్కువ 4) కనీస సౌకర్యాలు కూడా గ్రామాల్లో లేకపోవటం

1) 1 మాత్రమే సరైనది 2) 2 మాత్రమే సరైనది

3) 3,4 రెండూ సరియైనది 4) 1,2,3,4 అన్నీ సరియైనది

22. ............. గ్రామంలోని చిన్న పిల్లలకు పోషకాహారంతో పాటు టీకాలు కూడా అందిస్తారు.

1) అంగన్‌వాడీలు 2) ఆశ కార్యకర్త 3) 1 మరియు 2 డి) ఏదీ కాదు

23. యమ్.డి.యమ్ (మధ్యాహ్న భోజన పథకం) మొట్ట మొదటిగా ............ రాష్ట్రంలో ప్రారంభించారు.

1) తమిళనాడు 2) కేరళ 3) ఆంధ్రప్రదేశ్ 4) కర్ణాటక

24. ప్రజా సదుపాయాలు ................ కు సంబంధించినవి.

1) ప్రజల మౌలిక అవసరాలు 2) ప్రజల విలాస జీవితం

3) ప్రజల సౌకర్యం 4) పైన వేటికీ సంబంధించింది కాదు

25. ప్రవేటు సేవలు ప్రధానంగా ........... ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి.

1) రూరల్ ప్రాంతాలు 2) గ్రామాలు 3) పట్టణ ప్రాంతాలు 4) గిరిజన ప్రాంతాలు

26. ప్రజా సదుపాయాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి వాటిని ప్రజలకు అందించే బాధ్యత ................. ది అవుతుంది.

1) అసెంబ్లీ 2) ప్రభుత్వం 3) న్యాయశాఖ 4) ఆరోగ్యశాఖామంత్రి

27. ప్రజల కోసం ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులలో కూడిన ............ సేవలను ప్రభుత్వం నిర్వహిస్తుంది.

1) ప్రజా ఆరోగ్య సేవలు 2) ఉమ్మడి ఆరోగ్య సేవలు

3) ప్రవేటు ఆరోగ్య సేవలు 4) స్వాతంత్ర ఆరోగ్య సేవలు

28. ఈ క్రింది వానిలో "సరికాని" వాక్యములను గుర్తించుము.

ఎ) ఔషదాలు ఎగుమతులలో భారతదేశం వెనుకబడివుంది.

బి) ఔషదాల తయారు చేయడంలో ప్రపంచంలో భారతదేశం 4వ స్థానంలో ఉంది.

సి) పి.హెచ్.సి అనగా ప్రైమరీ హెల్త్ కౌన్సిల్.

డి) ప్రపంచంలో కెల్లా భారతదేశంలోనే అధికంగా వైద్యకళాశాలలు ఉన్నాయి.

1) బి మరియు డి 2) ఎ మరియు సి 3) బి మాత్రమే 4) సి మాత్రమే

29. ఈ క్రింది వానిలో సరియైన వాక్యములు.

ఎ) ప్రతి 5000 మందికి ఒక ఆరోగ్య ఉపకేంద్రం అందుబాటులో ఉంటుంది.

బి) ప్రతి 30,000 మందికి ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అందుబాటులో ఉంది.

సి) డివిజన్ స్థాయిలో 100 పడకల తో ప్రాంతీయ ఆసుపత్రి ఉంటుంది.

డి) మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) సి మాత్రమే 4) పైవన్నీ

30. ఈ క్రిందివానిలో సరియైన వాక్యమును గుర్తించుము.

ఎ) 30 పడకల ఆసుపత్రిని ప్రజా ఆరోగ్య కేంద్రం అంటారు.

బి) ఎ.పిలో 5 సం॥ల లోపు పిల్లల్లో వయస్సుకు తగ్గ బరువులేని వాళ్ళు 35% మంది ఉన్నారు.

సి) 31 శాతం మహిళల మరియు 25% పురుషులు పోషకాహార లోపానికి గురి అవుతున్నారు.

డి) ప్రతి సం॥ 15,000 మంది డాక్టర్లు అర్హత పొందుతున్నారు.

1) ఎ మరియు బి 2) సి మరియు డి 3) ఎ, బి మరియు డి 4) ఎ, సి, డి